RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



ఒంటిమిట్టలో టిడిపి బలోపేతానికి కలిసికట్టుగా పని చేస్తాం..!

7లో

నిర్దేశించిన ప్రకారం ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవాలి



నల్గొండ హైదరాబాద్ సంపుటి : 03 సంచిక : 269 బుధవారం 11 జూన్ 2025 పేజీలు : 8 వెల రూ. 1.00 epaper.manasakshi.in



## అంతర్జాతీయ సినీ సిటీగా

# హైదరాబాద్ అభివృద్ధి

### ఈ మేరకు తోణమే డిపిర్ సిద్ధం చేయాలి- మంత్రివర్గ ఉపసంఘం ఆదేశాలు



హైదరాబాద్‌ను అంతర్జాతీయ సినీ సిటీగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. నగరంలో మరింతగా సినీరంగం అభివృద్ధి చెందాలని ఆశించారు. ఇందుకు తగుచర్యలు అవసరమని అభిప్రాయపడింది.

- మిగతా 2లో పేజీలో

## అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు

రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల మహిళల నిరసనలు



2లో



2లో

## మరోమారు రాజాసింగ్ హాట్ కామెంట్స్

జూబిలీ హిల్స్ ఉప ఎన్నికపై అప్పడే రాజకీయాలు సొంత కులం వారికే టికెట్ వచ్చేలా యత్నాలు

## ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానికులకే ఉద్యోగాలు

### ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఏల అభివృద్ధికి రూ. 12 కోట్లు
### గ్రామసభల అనుమతితోనే అటవీ అధికారుల చర్యలు ఉండాలి
### ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలతో సమీక్షలో మంత్రి సీతక్క



హైదరాబాద్,జూన్10మన సాక్షి ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే దక్కేలాగా జిఓ నెం.3ను పునరుద్ధరించాలన్న పక్రియను ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి సీతక్క తెలిపారు. వెనకబడ్డ ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఏల అభివృద్ధికి రూ. 12 కోట్లు- ప్రత్యేకంగా కేటాయించినట్లు వెల్లడించారు. మంగళవారం మంత్రి సీతక్క అధ్యక్షతన మాసబ్ ట్యాంక్ లోని సంక్షేమ భవన్ లో గిరిజన, ఆదివాసి ఎంఎల్ఎల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ కానున్న డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్, ఎంఎల్ఏలు పాయం వెంకటేశ్వర్లు, వెడ్మ బొజ్జు పటేల్, కోవ లక్ష్మీ, అనిల్ జాదవ్, ఆదినారాయణ, -ట్రైకార్ ఛైర్మన్

మిగతా 2లో

# ఢిల్లీలోనే మకాం వేసిన సిఎం రేవంత్



- మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు
- కొందరు మంత్రుల శాఖల మార్పుపైనా చర్చ
- కెసి వేణుగోపాల్, ఖర్గేలతో సిఎం మంతనాలు
- పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి మంత్రి ఉత్తమ్

మిగతా 2లో



హైదరాబాద్,జూన్10మన సాక్షి తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయ లుదేరి వెళ్లారు. ఇకపోతే సోమవారం కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు.



2లో


## జాతీయ మహిళా కమిషన్ చొరవ అభినందనీయం

ఎక్స్ వేదికగా అభినందించిన మంత్రి లోకేశ్

అమరావతి,మన సాక్షి సాక్షి ఛానల్ చర్చలో అమరావతి మహిళలను ఉద్దేశించి జర్నలిస్ట్ కృష్ణంరాజు చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నది. అమరావతిని వేశ్యల నగరంగా కృష్ణంరాజు అభివర్ణించారు.

## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

మరోమారు కెసిఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు
చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు
భారీ కాన్వాయ్‌తో కెసిఆర్ హాజరయ్యేలా ప్లాన్






గజ్వేల్,జూన్10మన సాక్షి కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భారీగా జనసమీకరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీఅయ్యారు.

మిగతా 2లో

## పాక్ ఉగ్రవాద చర్యలను ఏమాత్రం సహించం

ఇలాగే కొనసాగితే పాక్‌లో చొచ్చుకు వెళ్లి దాడి చేస్తాం

విదేశాంగ మంత్రి జై శంకర్ ఘాటు హెచ్చరికలు




బ్రసెల్స్,జూన్10మన సాక్షి ఉగ్రదాడులతో రెచ్చగొడితే పాక్‌స్థాన్ లోపలకు చొచ్చుకెళ్లి మరీ భారత్ దాడులు చేస్తుందని విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ దాయాది దేశాన్ని మరోమారు హెచ్చరించారు. పహల్గాం వంటి పాశవిక ఉగ్రదాడులకు టెర్రరిస్టు సంస్థలు, వారి నేతలు పాల్ప డితే దెబ్బకు దెబ్బ తీస్తామని స్పష్టం చేశారు

- మిగతా 2లో పేజీలో

# పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నా...

**-ఆడబిడ్డలపై చేయి వేయాలంటే భయపడే పరిస్థితి రావాలి**

పడేలా చూడాలని సీఎం అన్నారు. మహిళలపై నేరాల విషయంలో పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించాలన్నారు. నేరం చేయాలనే ఆలోచన ఉన్నవారు పోలీసులు తీసుకునే చర్యల గురించి భయపడే పరిస్థితి రావాలన్నారు. ఆడబిడ్డలపై క్షణికావేశంలోనో, గంజాయి మత్తులోనో, వ్యవస్థీకృతంగానో నేరాలకు పాల్పడే వారికి శిక్షతప్పదనే అభిప్రాయాన్ని కలిగించాల్సి ఉందని సీఎం అన్నారు. ఈ రెండు ఘటనలే కాకుండా మహిళలపై అఘాయిత్యాలకు, వారిపై హింసకు, లైంగిక దాడికి ఎవరు పాల్పడినా గట్టి సందేశం ఇచ్చేలా పోలీస్ శాఖ దృర్యాప్తు, చర్యలు ఉండాలని సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో 5 ఏళ్లు నేరగాళ్లపై నియంత్రణ లేదని, గంజాయి, డ్రగ్స్, చట్టం అంటే భయం లేకపోవడం వల్ల నేరగాళ్లు అదుపులో లేకుండా పోయారని, దీంతో నేటికీ కొందరు పాత అలవాట్లను మానుకోవడం లేదని అన్నారు. ముఖ్యంగా గంజాయి బ్యాచ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. ఈ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నానని, 100 శాతం మార్పు కనిపించాలని సీఎం తెలిపారు. ఈ సమీక్షలో చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇంటలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్రలడ్డా ఇతర అధికారులు పాల్గొన్నారు.


# మహిళలపై సజ్జల వ్యాఖ్యలు దారుణం

. ఏపీ మహిళలను ఉద్దేశించి వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సజ్జల వ్యాఖ్యలను ప్రతీ ఒక్కరూ ఖండిస్తున్నారు. తాజాగా వైసీపీ నేత చేసిన కామెంట్స్‌పై వైఎస్ షర్మిలా రెడ్డి స్పందిస్తూ.. మహిళల మీద సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నా మన్నారు. మూర్ఖుడిలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహిళలను పిశాచులతో పోల్చుతారా.. మహిళలను రాక్షసులు అంటారా అంటూ ఫైర్ అయ్యారు. సంకర జాతి అని మహిళలను అవమానిస్తారా అని అన్నారు. చేసిన తప్పుకి క్షమాపణ చెప్పడానికి ఎందుకు నామోషీ అని ప్రశ్నించారు. వైసీపీ చేసిన తప్పును మళ్ళీ మళ్ళీ చేస్తోందన్నారు. ఇదే సజ్జల కొడుకు సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని తనను కూడా వదిలి పెట్టలేదన్నారు. సైతాన్ సైన్యంతో తన మీద తప్పుడు ప్రచారం చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ బిడ్డ అని, ఒక మహిళా అని చూడకుండా కించపరిచారని అన్నారు. జగన్ నా అక్క
చెల్లెళ్ళు అంటారని.. కానీ జగన్ సొంత చెల్లికే మర్యాద లేదని.. ఇక రాష్ట్రంలో వీళ్ళు మహిళలకు ఏం గౌరవం ఇస్తారు అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మహాసముద్రమన్నారు. సముద్రంలో మంచితో పాటు చెత్త కూడా ఉంటుందని తెలిపారు. అప్పుడప్పుడు చెత్త పైకి వస్తుందన్నారు. పార్టీ అభివృద్ధి చెందుతుంటే లాగే వాళ్ళు కూడా ఉన్నారన్నారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. పార్టీకి క్రమశిక్షణ కమిటీ ఉందని.. అటు-వంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. పార్టీపై దుష్ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని వైఎస్ షర్మిలా రెడ్డి హెచ్చరించారు.

# మరోమారు రాజాసింగ్ హాట్ కామెంట్స్

హైదరాబాద్,జూన్10 గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం కుల సమీకరణ ఆధారంగా బీజేపీ అభ్యర్థిని నిర్ణయించ బోతుందంటూ కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని ఉద్దేశించి పరోక్షంగా ఆయన వ్యాఖ్యానించారు. దీంతో జూబ్లీహిల్స్ టికెట్ రెడ్డి సామాజిక వర్గానికేనంటూ పార్టీలో ఓ చర్చ ప్రారంభమైంది. మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక ఆరు నెలల తర్వాత ఉంటుందని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో ముస్లిం ఓట్ బ్యాంకును బీఆర్ఎస్‌కి ఎంఐఎంలు విక్రయించారని ఆయన విమర్శించారు. అయితే రానున్న ఉప ఎన్నికల్లో ముస్లిం ఓటు బ్యాంకును ఎంఐఎం నేతలు.. బీఆర్ఎస్ పార్టీకి అమ్ముతారా? లేక కాంగ్రెస్ పార్టీకి విక్రయిస్తారా? అనేది చూడాలన్నారు.ఇక బీజేపీ విషయానికి వస్తే.. గతంలో కుల రాజకీయం జరిగిందన్నారు. మరి ప్రస్తుతం కూడా కుల రాజకీయం జరుగుతుందా? లేక పార్టీలోని సీనియర్లకు అవకాశం ఇస్తారా? అనేది చూడాల్సి ఉందని ఎమ్మెల్యే రాజా సింగ్ అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహకరిస్తే.. తెలంగాణ అభివృద్ధి దూసుకుపోతుందన్నారు. ఈ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఆ క్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. కిషన్ రెడ్డికి, ఎమ్మెల్యే రాజాసింగ్ మధ్య అంతర్గతంగా కోల్డ్ వార్ నడుస్తుందంటూ పార్టీలో చర్చ నడుస్తోందనే ఓ ప్రచారం సాగుతోంది.

# పాక్ ఉగ్రవాద చర్యలను ఏమాత్రం సహించం



. బహిరంగంగా పాక్ ఉగ్రవాదులకు శిక్షణను ఇస్తూ వారిని భారత్‌పైకి ఉసిగొల్పుతు న్నారని, దీనిని ఇకముందు సహించేది లేదన్నారు. పహల్గాం ఉగ్రదాడికి జవాబుగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన నెల రోజుల అనంతరం యూరప్‌లో జైశంకర్ పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా బెల్జియం, లక్సంబర్గ్‌లో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎంతో మంది అమాయకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులకు బహిరంగంగానే పాకిస్థాన్ శిక్షణ ఇస్తూ, వారిని ఇండియాపైకి ఉసిగొలుపుతోందని కేంద్రమంత్రి దుయ్యబట్టారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. భారత్‌పై దాడులకు ఉగ్రవాదాన్ని ఒక సాధనంగా పాకిస్థాన్ మార్చుకుందని, ఇదే రెండు దేశాల మధ్య సమస్యలకు దారితీస్తోందని చెప్పారు. పాక్‌తో గత నెలలో యుద్ధం చెలరేగడానికి దారి తీసిన పరిస్థితులు ఇప్పటికీ అలాగే ఉన్నాయా? అనే ప్రశ్నకు జైశంకర్ బదులిచ్చారు. ఉగ్రవాదంతో ఉద్రిక్తతలు పెంచడానికే వాళ్లు కట్టుబడి ఉంటే ఆ పరిస్థితులు ఉన్నట్టేనని ఆయన సమాధానమిచ్చారు. యుద్ధం సందర్భంగా జరిగిన నష్టంపై కేంద్రమంత్రిని ప్రశ్నించగా.. సంబంధిత అధికారులు ఇందుకు సిద్ధంగా ఉన్నప్పుడు వెల్లడిస్తారని చెప్పారు.

# అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి



హైదరాబాద్,జూన్10సినీరంగంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి.శ్రీధర్ బాబుతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. జాతీయ, అంతర్జాతీయ సినీ పరిశ్రమలను ఆకర్షించేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని కేబినెట్ సబ్ కమిటీ- పేర్కొంది. సినిమా షూటింగ్‌లకు పోలీసు, ఫైర్, మున్సిపాలిటీ- తదితర శాఖల అనుమతులన్నీ సింగిల్ విండో పద్ధతిలో అందేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. అనుమతులు పొందేందుకు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలని భట్టి విక్రమార్క సూచించారు. థియేటర్లలో తినుబండారాల ధరలను నియంత్రించాలని అధికారులకు ఉపముఖ్యమంత్రి, మంత్రులు స్పష్టం చేశారు. అధిక ధరలకు విక్రయించడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు గతంలో ప్రభుత్వం కేటాయించిన 50 ఎకరాల్లో ప్రస్తుతం నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో తెలపాలని కేబినెట్ సబ్ కమిటీ- ఆదేశించింది. సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీపై ఏర్పాటు చేసిన కమిటీని తదుపరి సమావేశానికి పిలిపించాలని తెలిపారు. ఈనెల 14న గద్దర్ ఫిలిం అవార్డుల వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ- సీఎం దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, కమిషనర్ హరీష్, డైరెక్టర్ కిశోర్ బాబు, హోం శాఖ ప్రత్యేక సీఎస్ రవి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మహిళా కమిషన్ చొరవ అభినందనీయం

(మొదటి పేజి (తరువాయి)

దీంతో ఆంధ్రప్రదేశ్‌లో ఆగ్రహ జ్వాలలు రేకెత్తాయి. సాక్షి ఛానెల్‌పై, జర్నలిస్ట్ కృష్ణంరాజుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాగా, కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుంది. మహిళా కమిషన్ చొరవను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభినందించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓట్వీట్ చేశారు. అమరావతి మహిళలను ఉద్దేశిస్తూ కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై తక్షణమే స్పందించి చర్యలకు ఆదేశించిన జాతీయ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ విజయ రహత్కర్‌కు అభినందనలు. అమరావతి మహిళా రైతులను వేశ్యలుగా అభివర్ణించడం సిగ్గుచేటు- మాత్రమే కాదు.. నేరం కూడా. ఈ ఘటనపై జాతీయ మహిళా కమిషన్ సత్వరమే స్పందించి వేగంగా చర్య తీసుకోవడం ద్వారా అలాంటి వ్యాఖ్యలను ఉపేక్షించేది లేదనే బలమైన సందేశం ఇచ్చింది. మేమంతా అమరావతి మహిళా రైతుల వెనుక ఉన్నాం. వారికి సత్వరమే న్యాయం జరగాలి అన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానికులకే ఉద్యోగాలు

(మొదటి పేజి (తరువాయి)

బెల్లయ్య నాయక్, జిసిసి ఛైర్మన్ కోట్నాక్ తిరుపతి, -ట్రైబల్ సెక్రటరీ శరత్, ఎస్‌టి గురుకుల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మీ, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, జిసిసి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. రూ. 1,000 కోట్లతో రాజీవ్ యువ వికాశం, రూ. 12,600 కోట్లతో ఇందిర సౌరజల గిరి వికాసం, రూ.17,168 కోట్లతో ఎస్‌టి ఎస్‌డిఎఫ్ నిధులతో గిరిజనుల విద్య, ఆరోగ్యం, వసతి, ఉపాధి, మౌలిక వసతుల కల్పన వంటి ప్రజా ప్రయోజన పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు సమావేశం ధన్యవాదాలు తెలిపింది. ఏజెన్సీ పాంత్రాల్లో అటవీ శాఖ అధికారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను ఎంఎల్‌ఎలు మంత్రి దృష్టికి తెచ్చారు. గ్రామ సభల అనుమతులు లేకుండా, పెసా చట్టాలను ఉల్లంఘిస్తు అటవీ అధికారులు ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని అసంతృప్తిని వ్యక్తం చేశారు. తడోబా టైగర్ రిజర్వ్, కవ్వాల్ -టైగర్ రిజర్వు మధ్యలో ఉన్న ప్రాంతాన్ని కొమురం భీం కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటిస్తూ తెచ్చిన జిఓ నెం.49ను ఉపసంహరించుకోవాలని ఎంఎల్‌ఎలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గ్రామసభ అనుమతి లేకుండానే గ్రామంలో ప్రవేశించి ఫారెస్ట్ ఏరియా పేరుతొ భూములను స్వాదీనం చేసుకోవడాన్ని వారు తప్పుపట్టారు. గ్రామసభ అనుమతి లేకుండా గిరిజన గ్రామల్లో, పొలాల్లో అటవీశాఖ అధికారులు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూ సమావేశం తీర్మానించింది. రాజీవ్ యువ వికాసం, ఇందిర సిరి జల వికాసం, అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల పై ప్రదానం గా చర్చ జరిగింది. డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ ను ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఐటిడిఎల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు సాధించుకున్నామన్నారు. ఎస్‌టిలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రత్యేక కోటా కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇందిరా సౌర జల గిరి వికాసం ద్వారా గిరిజన రైతుల భూముల్లో సిరులు పండించబోతున్నామన్నారు.

# ఢిల్లీలోనే మకాం వేసిన సిఎం రేవంత్



మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసు కుంటాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయంకు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు అధిష్టానానికి నివేదించారు. అలాగే మంత్రుల పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం, న్యాయం సహా పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు- తెలిసింది.

# నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

(మొదటి పేజి (తరువాయి)

ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది.

కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు- ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండడంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు- సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు- సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు- చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం..

అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. ఇప్పటికే ఈటెల, హరీష్‌లతో విచారణ ముగిసింది.

# గొందళి సమజ్ సంఘాన్ని బీసీ జాబితాలో చేర్చాలని వినతి



కూకట్ పల్లి, జూన్ 10,మన సాక్షి:
తెలంగాణ రాష్ట్ర బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ను మంగళవారం వారి కార్యాలయంలో కలిసి గొందలి సమాజ్ సంఘం ను బీసీ జాబితాలో చేర్చాలని వినతి పత్రం అందజేసిన శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్ నాథ్ దుగ్గే.ఈ సందర్భంగా ఏక్ నాథ్ మాట్లాడుతూ గొందళి సమజ్ సంఘం బీసీ జాబితాలో చేర్చాలని బీసీ జాబితాలో తమ కులం లేకపోవడంతో తమ పిల్లలు,తము చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చాలా ఏళ్లుగా తమ గోడు వెల్లబోసుకుంటు న్నామని గత ప్రభుత్వంలో సైతం వినతి పత్రాలు అందజేసిన ఎలాంటి స్పందన లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమ సంఘమును బీసీ జాబితాలో చేర్చి తమ సమస్యలు పరిష్కరించాలని బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,కు బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు వినతి పత్రం అందజేసిన శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు,తెలంగాణ రాష్ట్ర గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్ నాథ్ దుగ్గే. సానుకూలంగా స్పందించిన బీసీ మంత్రి ఉన్న ప్రభాకర్ గౌడ్,బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్. ఈ కార్యక్రమంలో యు.సందీప్, జి.అనిల్, ఆర్.సూరజ్, కె.పండరి, ఆర్.జగదీష్,గొందళి సమసజ్ సంఘం సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన జిల్లా ఆర్టీఏ మెంబర్ రాజేష్..!



నారాయణపేట టౌన్, జూన్ 10, మన సాక్షి :జిల్లా ఆర్టీఏ బోర్డు మేంబర్ పోషల్ రాజేష్ మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో మర్యా దపూర్వకంగా కలిసి పూల మొక్క అంద జేశారు. కలెక్టర్ కూడా ఆర్టీఏ మెంబర్ అయినం దుకు పోషల్ రాజేష్ కు శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో జరిగే రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని రోడ్డు రవాణా అథారిటీ చైర్మన్ గా ఉన్న కలెక్టర్ పోషల్ రాజేష్ కు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రోడ్ సేఫ్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని రోడ్డు రవాణా సంస్థ పై ప్రజలకు భద్రత కల్పించుటలో తన పాత్ర చురుకుగా ఉండాలని సూచించారు.

# బడి బాట ప్రచార రథం ప్రారంభించిన జిల్లా కలెక్టర్..!



నారాయణపేట టౌన్,జూన్ 10,మన సాక్షి :
ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పించాలని అవగాహన కల్పించడం కోసం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సం ఘం ఆధ్వర్యంలో బడిబాట ప్రచార రథాన్ని మంగళవారం కలెక్టర్ సిక్తా పట్నాయ క్, జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద రాజులు జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ బడులను పటిష్టం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని సూచించారు.ప్రభుత్వ బడి ప్రచార రథం ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్ర మంలో తపస్ రాష్ట్ర నాయకులు గుంపు బాల్రాజ్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేర్ కృష్ణారెడ్డి, నరసింహ, సెక్టోరియల్ అధికారులు నాగార్జున రెడ్డి, రాజేంద్ర కుమార్, యాదయ్య,జిల్లాలోని అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు నిజాముద్దీన్, బాలాజీ, బాలకిష్ణప్ప, అనిల్ గౌడ్, మురళీధర్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఆంజనేయులు, రామ్ రెడ్డి,తపస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతయ్య, సీతారాములు, గురునాథ్ రెడ్డి,శ్రీనివాస్, చిన్న నరసింహులు, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే...రాజ మార్గం

## - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేట టౌన్,జూన్ 10, మన సాక్షి :వివాదాలు అనేవి పెంచుకోవాలను కుంటే జీవితకాలం కొనసాగుతాయి...ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షీదారులకు విజ్ఞప్తి చేశారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ 14న నారాయణపేట, కోస్గి కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా కక్షీదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతు ందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన విడాకుల కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ అన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్/ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు.జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

# విద్యుత్ షాక్ తో 40 గొర్రెలు మృతి..!



ధర్మారం ,జూన్ 10,మన సాక్షి: ధర్మారం మండలంలోని చామనపల్లి గ్రామంలో అదే గ్రామానికి చెందిన దాడి ఓదెలు ,గాడి ఐలయ్య, మెట్టు లచ్చయ్య ,ఆవుల భూమయ్య, బైరం రాయలింగు ,మెట్టు రాజు , నెట్టు మల్లయ్య ,బొమ్మ లచ్చయ్యకు చెందిన సుమారు 700 ,గొర్రెలు కటికనేపల్లి గ్రామ శివారులోని మేతకు వెళ్లాయి, సున్నం వాగు దగ్గరలో ఉన్న పాత ఓల్డ్ స్తంభం నికి తీగలాగా అల్లుకొని వైరుతో సహా నీళ్లకు కరెంటు వచ్చి, 100 గోర్లు చనిపోవడం జరిగినది, ఈ గొర్ల ను గొర్రెల మృతితో ఉపాధి కోల్పోయిన గొర్రెల కాపాడుల కుటుంబాల సభ్యులకు మృత్యువాత పడిన మూగజీవులను చూసి కన్నీరు మున్నాయి అయ్యారు మరణించిన గొర్రెలకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని గొర్రెల కాపరులు డిమాండ్ చేశారు.కాపరులను ఆదుకోవాలని బిజెపి నాయకులు కన్నా అంజయ్య, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు.దీనికి సంబంధించిన విద్యుత్ వాళ్ల నిర్లక్ష్యం వల్ల ఈ యొక్క సంఘటన జరిగిందని, అదే సమయంలో గొర్ల కాపరులకు యొక్క గొర్రెలకు పట్టిన ప్రమాదం మనుషుల కూడా జరిగేది, అలాగే ఉపాధి పనులు చేసే వారికి జరిగిన ప్రాణనష్టం జరుగును, కావున విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వలన ఈ యొక్క సంఘటన జరిగిందని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, మెడవేణి శ్రీనివాస్, కొమ్ము రాంబాబు, మరి కొంతమంది నాయకులు పాల్గొన్నారు.

# పోడు హక్కు పత్రాలు ఇవ్వాలి

## - ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలి



మంగపేట జూన్ 10,మన సాక్షి:ఆదివాసి గిరిజన సంఘం టీఏజీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని, ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలని మండలంలోని ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ ఇంచార్జీ ప్రకాష్ కి, వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గిరీజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పూనం నాగేష్ మాట్లాడుతూ. మండల వ్యాప్తంగా ఉన్నటువంటి గత 30 ఏళ్ల క్రితం నుంచి కాస్త కబ్జాలో ఉన్న పోడు భూములకు హక్కు పత్రాలు ప్రభుత్వంలోనే ఇస్తానని సర్వేలు కూడా చేసి ఇంతవరకు ఇవ్వలేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అందరికీ పట్టాలిస్తానని చెప్పి ఆ ఊసే లేదని అన్నారు. అదే కాకుండా పోడు భూముని సాగు చేసుకుంటున్న క్రమంలో ఫారెస్ట్ అధికారులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని అట్టి ప్రయత్నాన్ని విరమించుకొని వారికి సహకరించాలని కోరారు.భూమినే జీవనాధారంగా బతుకుతున్న వీరికి హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జాగటి చిన్న, గిరిజన సంఘం మండల నాయకులు కురుసం చిరంజీవి, కురుసం సంతోష్ , వెల్కమ్ దేవయ్య, మాడవి మంగయ్య, ఉంగయ్య, దుర్రో అర్జున్, 15 మంది పోడు సాగుదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట..అంగన్వాడి బాట విజయవంతం చేయాలి




నారాయణపేట టౌన్, జూన్ 10, మన సాక్షి :జిల్లాలో అమ్మ మాట–అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ సూచించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. అంగన్ వాడీ కేంద్రాల పరిధిలో ప్రీస్కూల్ నమోదు కోసం ర్యాలీ నిర్వహించాలని, ప్రైవేట్ ప్రీస్కూల్ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలలో నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు.పిల్లల తల్లిదండ్రులు మరియు తాతా అమ్మమ్మలు అందరూ ర్యాలీలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యంగా అంగన్ వాడీ కేంద్రాలలో వంటగదిలోని పారిశుధ్యంపై దృష్టి పెట్టాలన్నారు. అందుబాటులో ఉన్న ప్రదేశాలలో పోషణ్ వాటిక కోసం సిద్ధం చేయాలని సూచించారు. అన్ని ప్రీస్కూల్ సామగ్రిని ప్రదర్శించాలన్నారు.అంగన్‌వాడీలతో సెల్ఫీ – తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, విఐపిలతో సెల్ఫీ తీసుకోవాలన్నారు. బుధవారం ఎగ్ బిర్యానీ మెనూను అనుసరించాలని సూచించారు.కొత్త నమోదు కోసం ప్రీస్కూల్ పిల్లల గృహ సందర్శనలను చేయాలన్నారు. ప్రీస్కూల్ లర్నింగ్ కార్నర్ ను తయారు చేయాలని, కేంద్రాలలో బాలలకు స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించాలని ఆయన సూచించారు. కేంద్రాలలో సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించి, ప్రీస్కూల్ పుస్తకాలను ప్రదర్శించి, పూర్వ ప్రాథమిక విద్య గురించి తల్లిదండ్రులకు చెప్పాలన్నారు. విధిగా కేంద్రాలకు పిల్లలను పంపించేలా తల్లిదండ్రులను ప్రోత్సహిస్తూ సన్మాన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ లు, సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి లక్ష్మణ్ కుమార్ కు స్వాగతం పలికిన నాయకులు



ధర్మారం,జూన్ 10,మన సాక్షి: ధర్మారం మండలలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ధర్మారం మండల కాంగ్రెస్ నాయకులు గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మరం మండలం ఎప్పటికీ మరిచిపో నని నన్ను 2006 లో నన్ను జెడ్పిటిసిగా గెలిపించిన ధర్మారం మండల ప్రజలకు అదేవిధంగా ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు,మాదిగ సామాజిక నుండి నాకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కేటాయించిన రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ,తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఆశీర్వాదం తోటి నాకు మంత్రి పదవి వచ్చిందని, ప్రజల రుణం ఎప్పటికీ మర్చిపోనని హామీ ఇస్తున్నాను , ఈ కార్యక్రమంలో నాయకులు దేవి జనార్ధన్ ,కాడే సూర్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈదుల శ్రీనివాస్, ఎండి బాబా, ఎండి అస్సరఫ్ అలీ, దేవి అఖిల్, మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# అమ్మ మాట...అంగన్వాడీ బాట కార్యక్రమం



నేలకొండపల్లి, జూన్ 10,మన సాక్షి:అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసి చిన్నారుల ప్రవేశాలను పెంచేందుకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమంను మంగళవారం శ్రీకారం చుట్టారు. ఈ నెల 10 నుంచి 17 వరకు రోజు చిన్నారులను ఆకర్షించేలా వివిధ కార్యక్రమాలు చేపట్టేందుకు అధికారులు కార్యచరణ ను సిద్ధం చేశారు. తొలి రోజు అంగన్వాడీ కేంద్రంను అలంకరించి, తల్లిదండ్రులు, చిన్నారులకు స్వాగతం పలికారు. మండలం లోని రాజేశ్వరపురం, కోరట్లగూడెం అంగన్వాడీ టీచర్లు ఉమారాణి, బచ్చలకూరి నిర్మలలు మాట్లాడారు...అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూడేళ్లు దాటిన పిల్లలను గుర్తించి వారి ఇళ్ల ను సందర్శించి కేంద్రాలలో చేరాలని కోరుతున్నట్లు తెలిపారు. 5 ఏళ్లు దాటిన చిన్నారులను పాఠశాలలో చేర్పించనున్నట్లు పేర్కొన్నారు. పోషణ వాటిక, కిచెన్ ఇతరత్రా అభివృద్ధి లబ్ధిదారులకు పోషకాహారం పై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. 17న సామూహిక అక్షరభ్యాసం చేయిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి..!



నేలకొండపల్లి,జూన్ 10,మన సాక్షి:ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో ఈత కొట్టేందుకు వెళ్లి యువకుడు “మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని, రాజేశ్వరపురం గ్రామానికి చెందిన రెడ్డబోయిన హరికృష్ణ (32) తన కుమారుడు శివరామ్ ను తీసుకుని మంగళవారం గ్రామంలోని వ్యవసాయ బావిలో ఈత కొట్టేందుకు వెళ్లారు. తొలుత హరికృష్ణ బావి లోకి దూకి ఈత కొడుతున్నాడు. కుమారుడు కు ఈత నేర్పుతానని చెప్పి..బావిలోకి దిగమని అడిగాడు..కానీ కుమారుడు భయంతో రానన్నాడు. హరికృష్ణ ఈత కొడుతూ ప్రమాదవశాత్తు బావిలో మునిగి మృతి చెందాడు. మృతుడు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో మృతదేహం కు పోస్టుమార్టమ్ నిర్వహించారు. అప్పటి వరకు అందరితో కలివిడిగా ఉండి... మృత్యుఒడిలోకి చేరటంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు బోరున విలపించారు.

# గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకుల అడ్మిషన్లు

## – మార్గదర్శకాల విడుదలకు మంత్రికి విజ్ఞప్తి



జగిత్యాల,జూన్ 10,మన సాక్షి:ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు ఈ విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లు ఇవ్వాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను స్టేట్ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డిలు మంగళవారం హైదరాబాద్ లో కలిసి విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓ. నెం. 205 ప్రకారం. ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ అడ్మిషన్ల మార్గదర్శకాలు విడుదల చేయాలని వారు కోరారు. గల్ఫ్ బాధితుల పిల్లలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు




నేలకొండపల్లి, జూన్ 10,మన సాక్షి:కల్తీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు బీ.సరిత హెచ్చరించారు. మండల కేంద్రం లోని రైతు వేదికలో మంగళవారం విత్తన డీలర్లతో సమీక్ష సమావేశం లో ఆమె మాట్లాడారు... డీలర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రికార్డుల ప్రకారం స్టాక్ లేకుంటే స్టాక్ ను సీజ్ చేసి యాజమాని పై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఎరువులు కుత్రిమ కొరత సృష్టించే వారిపై శాఖ పరమైన చర్యలు తీవ్రంగా ఉంటాయని అన్నారు. రైతులు కొనుగోలు చేసే ప్రతీ వస్తువు కు రశీదు లు తీసుకోవాలని సూచించారు. గ్రామాలకు వచ్చి విత్తనాలు విక్రయించే వారి పై తమకు సమాచారం అందించాలని సూచించారు. ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ దుకాణాల వద్ద ధరల పట్టిక ను ఏర్పాటు చేయాలని సూచించారు. అధిక ధరలకు విక్రయిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాధికారి యం.రాధ, డీలర్స్ ధీరావత్ రాధాకృష్ణమూర్తి, గెల్లా వెంకటేశ్వరరావు, ఏఈవో లు అవినాష్, దుర్గాభవాని, శిరీష తదితరులు పాల్గొన్నారు.అనంతరం మండలంలోని వివిధ గ్రామాలలో దుకాణాలను తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు.

# లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

## – ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి



నారాయణపేట టౌన్, జూమ్ 10 మనసాక్షి :- నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనే హెూదాను పక్కనపెట్టి మీకోసం ఓ సేవకురాలిగా పనిచేస్తున్నానని, మీరందరు నన్ను ఆశీర్వదిస్తూ,నాకు అండగా నిలవాలని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం. పర్ణిక రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం నారాయణపేట ఆర్డివో కార్యాలయంలో నారాయణపేట పట్టణం మండలానికి చెందిన సుమారు 200 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో వార్డులో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందించే బాధ్యతనాదన్నారు. పేద ధనిక తేడా లేకుండా నిరుపేదలకు సైతం సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. వీటితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. గత 10 ఏళ్లలో గత ప్రభుత్వం ప్రజలను పట్టించుకోలేదన్నారు. ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయలేదన్నారు. మన నియోజకవర్గంలో రూ. 200 కోట్లు రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఉద్దేశంతో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం ప్రారంభించడం జరిగిందన్నారు. అంతేకాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా 3500 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పేట కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభం అయిందని ఈ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు జరుగుతున్న అభివృద్ధిని అందరికీ తెలియజేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచంద్రరావు, తాసిల్దార్ అమరేంద్ర కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి సలీం, మాజీ మార్కెట్ చైర్మన్ బండి. వేణుగోపాల్,ఆర్టివో బోర్డ్ మెంబర్ పోషల్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ గౌడ్,మహేష్,సతీష్ గౌడ్, వెంకు,మహిమూద్ ఖురేషి, యూసఫ్ తాజ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ తక్షణమే నిలిపివేయాలి నిరసన..!




నేలకొండపల్లి, జూన్ 10,మన సాక్షి: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను చంపడాన్ని ఖండిస్తూ మంగళవారం సాయంత్రం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. తొలుత సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ భారీ ప్రదర్శనగా బయలుదేరి పొట్టి శ్రీరాములు సెంటర్ కు చేరుకున్నారు. అనంతరం సిపిఐ(ఎం) మండల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వర రావు, మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, సిపిఐ జిల్లా సమితి నాయకులు కర్నాటి భాను ప్రసాద్, ఎమ్మెల్ పార్టీ మాస్ లైన్ నాయకులు పగిడికత్తుల రామదాసు మాట్లాడుతూ మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం తక్షణమే శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. మావోయిస్టుల పేరుతో ఆదివాసీలను చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగం ఆర్టికల్ 21 ప్రకారం దేశంలో ప్రతి పౌరుడు జీవించే హక్కు ఉందని రాజ్యాంగం చెపుతుందని రాజ్యాంగ విలువలను విస్మరిస్తూ నేడు బిజెపి ప్రభుత్వం ఆదివాసీలను హత్య చేయడం దారుణమన్నారు. అడవులలో బాక్సైట్ గనుల కోసం ఆదివాసీలను ఖాళీ చేయించాలని, ఆదివాసీల సంపదను ఈ దేశం నుండి బడా పెట్టుబడుదారుల కంపెనీలకు ధారత్వం చేసేందుకే ఆపరేషన్ కగారును సృష్టించారని వారు విమర్శించారు. అడవులను ఖాళీ చేయించే పేరుతో ఆదివాసీలను చంపుతున్నారని తక్షణమే ఎన్కౌంటర్లను నిలిపేసి కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయ కులు కట్టెకోల వెంకన్న మారుతి కొండలరావు, ఎడ్ల తిరపారావు, పెద్దిరాజు నరసయ్య, మందడపు మురళీకృష్ణ, దుగ్గి నరసింహారావు, బిక్షం, సిపిఐ మండల సహాయ కారదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సైదారావు, కాల్వ కోటేశ్వరరావు, సామాల మల్లికార్జున్, పి నాగేశ్వర రావు, డి రామదాసు, పుల్లయ్య, అయోధ్య,ఎలమద్ది లెనిన్, సిపిఎం టౌన్ కార్యదర్శి చారి తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





నారాయణపేట టౌన్, జూన్ 10, మన సాక్షి : నారాయణపేట మండలం అప్పక్ పల్లి వద్ద గల మెడికల్ కాలేజీలో కి ఇటీవలే మార్చబడిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. కళాశాల భవనంలో ఏర్పాటు చేసిన ఆస్పత్రికి చెందిన వివిధ విభాగాలను ఆమె పరిశీలించారు. ఆస్పత్రిలోని జనరల్ వార్డ్, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వార్డులకు వెళ్ళి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు.

ల్యాబ్, ఐసిటిసి, ఫార్మసీ, రిజిస్ట్రేషన్ విభాగాలను చూశారు. రిజిస్ట్రేషన్ వద్ద పేర్ల నమోదు రోగులు అధికంగా ఉండడం చూసి రోజుకు ఎంతమంది ఓపి, ఐపి పేషెంట్లు ఉంటున్నారని అక్కడి కంప్యూటర్ ఆపరేటర్ల ను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 1 నుంచి జిల్లా ఆస్పత్రి కొత్త భవనంలోకి మార్చడం జరిగిందని ఆ రోజు నుంచి ఇప్పటి వరకు 2 వేలకు పైగా వైద్య సేవలు పొందినట్లు ఆపరేటర్లు కంప్యూటర్ ద్వారా రోజుల సంఖ్య వివరాలను కలెక్టర్ కు చూపించారు. రోగులు, వారి బంధువులు కూర్చునేందుకు అవసరమైన కుర్చీలను ఏర్పాటు చేయించాలని అక్కడి సిబ్బందికి కలెక్టర్ సూచించారు. అనంతరం ఎక్స్ రే, కొత్తగా ప్రారంభించిన సిటీ స్కాన్ విభాగాన్ని ఆమె పరిశీలించారు. వాటితో పాటు ప్రసూతి విభాగం, చిన్న పిల్లల విభాగాన్ని చూశారు. ఇంకా ఏమైనా అవసరమైతే ఇండెంట్ ఇవ్వాలన్నారు. మూడో అంతస్తులో ఉన్న నాలుగు ఆపరేషన్ థియేటర్లను వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. చివరగా ఆస్పత్రి వెనుక భాగంలో ఎం సి హెచ్ ( మదర్ అండ్ చైల్డ్ హెల్త్) సెంటర్ నిర్మాణం కోసం కొనసాగుతున్న భూమి చదును పనులను, అవతలి వైపు జరుగుతున్న నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.

# ప్రతి ఒక్కరికి శిక్షణ పూర్తి



జగిత్యాల,జూన్ 10,మన సాక్షి: విద్యాశాఖలో అధికారులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పాటు మధ్యాహ్న భోజన కార్మికులకు పారిశుధ్య కార్మికులకు కూడా శిక్షణ పూర్తి చేసినట్లు మల్లాపూర్ మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మల్లాపూర్ మండల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన కార్మికులకు ,పారిశుధ్య కార్మికులకు శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నూతన విద్యాసంవత్సర ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు , నోటు పుస్తకాలు , యూనిఫారంలు పాఠశాలకు చేరాయని 12 వతేదీ న పండుగ వాతావరణం లో పంపిణి చేసి విద్యా సంవత్సరాన్ని పండుగ వాతావరణంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు

# టీపీసీసీ ఇంచార్జిగా జరిపేటి జైపాల్ నియామకం



శేరిలింగంపల్లి,జూన్ 10,మన సాక్షి: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా షాద్ నగర్ నియోజకవర్గానికి ఇన్చార్జిగా నియమితులైన తెలంగాణ రాష్ట్ర ఎం బీ సీ చైర్మన్ జెరిపేటి జైపాల్ మంగళవారం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో షాద్ నగర్ నియోజకవర్గంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చెల్ల నరసింహారెడ్డిలు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో ఉరేసుకొని వ్యక్తి మృతి..!



శంకర్‌పల్లి,జూన్ 10,మన సాక్షి:అప్పుల బాధతో వ్యక్తి మృతి చెందిన ఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం కూకట్ పల్లికి చెందిన బండి రామ మైసూరారెడ్డి (43) వ్యాపారం చేస్తూ ఉండేవాడు. ఆన్ లైన్ రమ్మీ గేమ్ లకు బానిసై, అప్పుల పాలయ్యి జీవితం మీద విరక్తి చెంది శంకర్‌పల్లిలోని విష్ణు లాడ్జిలో ఫ్యానుకు ఉరేసుకుని మంగళవారం మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య మల్లికా రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



నేలకొండపల్లి, జూన్ 10,మన సాక్షి: ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడం కన్నా మన ఊరి ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ కూడా ఉంటుందని బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని మంగాపురం తండా ఎంపీపీ ఎస్ ప్రధాన ఉపాధ్యాయుడు ఆనంద్ కోరారు.మంగళవారం మండలంలోని మంగాపురం తండాలోని పలు కాలనీ గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాల ఔన్నత్యాన్ని వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని మీ పిల్లవాడి పూర్తి బాధ్యత తీసుకొని చక్కనైన విద్యను అందిస్తామని ప్రతి పిల్లవాడి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదివిస్తామని ప్రధాన ఉపాధ్యాయుడు ఆనంద్ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడటం జరిగినది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందిస్తామని ఆనంద్ తెలిపారు.

# నాణ్యత లోపంతో డ్రైనేజ్, సీసీ రోడ్ నిర్మాణం..!


## – అధికారుల పర్యవేక్షణ కరువు



మంగపేట,జూన్ 10, మన సాక్షి: మండలంలోని కమలాపురం అంబేద్కర్ కాలనీ గ్రామంలో డ్రైనేజ్, సిసి రోడ్,నాణ్యత లోపంతో నిర్మిస్తున్నారు. పదికాలాల పాటు ఉండేలా నాణ్యతతో నిర్మించాలని అధికారులు చెపుతుంటే మరోవైపు కాంట్రాక్టర్ కాసులకు కక్కుర్తిపడి ఇష్టారాజ్యంగా డ్రైనేజ్, సిసి రోడ్డును, నిర్మించారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇష్టారాజ్యంగా డ్రైనేజ్, సిసి రోడ్డు ను వేశారని అంబేద్కర్ కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఇష్టానుసారంగా నిర్మాణాలు:
పనులు పొందిన గుత్తే దారులు నాణ్యత ప్రమాణాలు పాటించ కుండా ఇష్టానుసారంగా డ్రైనేజ్, సీసీ రోడ్ల, నిర్మాణాలను చేపట్టినట్లు తెలుస్తోంది. నాణ్యతతో తనకు పని లేదు. రోడ్డు వేశమా. కమిషన్ ఇచ్చామా. బిల్లు పొందమా అన్నట్లు కొందరు గుత్తేదారుల వ్యవహార శైలి వుంది. నిర్మాణంలో నాసికరకమైన ఇసుక వాడటంతో పాటు. ఇసుక శాతం కంటే కంకర పొడి (డస్ట్) ఎక్కువగా వాడటం, తక్కువ గ్రేడ్ సిమెంట్ వినియోగిస్తూ. ఒక లోడ్ కి సుమారు10 కట్టలు సిమెంట్ ఉపయోగానికి, 5 లేదా 6 బస్తాలను వినియోగిస్తూ నాణ్యతను విస్మరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా గుత్తేదారుడు నిర్మాణాలు చేపట్టినట్లు అంబేద్కర్ కాలనీ ప్రజలు విమర్శిస్తున్నారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న రెవిన్యూ సదస్సులు



ముదిగొండ, జూన్ 10,మన సాక్షి: మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో ఆరవ రోజు రెవిన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగినది.రెవిన్యూ సదస్సులలో భాగంగా రైతుల సమస్యలను తెలుసుకొని, వారి సమస్యలపై కొన్ని సలహాలను తెలియజేసి,వారి సమస్యలపై అవగాహన తెలియజేసి దరఖాస్తులను స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు ఆర్ ఐ ప్రసన్న కుమార్ ,డిప్యూటీ తాసిల్దార్ కే లక్ష్మి ,జూనియర్ అసిస్టెంట్ జానీ మియా, జూనియర్ అసిస్టెంట్ రమాదేవి , అలాగే గ్రామ పెద్దలైన వల్లూరి భద్రారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పందిరి అంజయ్య, దేవరపల్లి ఆదినారాయణ రెడ్డి, గ్రామ నాయకులు ఇలవల పుల్లారెడ్డి , గ్రామ శాఖ అధ్యక్షులు పాత కోటి, మొదలుగురు, తదితరులు పాల్గొన్నారు .

# నిరుపేద వృద్ధురాలికి ఆర్థిక సహాయం



మంగపేట,జూన్ 10,మన సాక్షి: మండల కేంద్రానికి చెందిన అనుము సమ్మక్క ఉండటానికి సరైన ఇల్లు లేని దినస్థితిలో జీవిస్తుంది అని తెలుసుకున్న ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సభ్యులు ఆమె ఇంటికి వెళ్లి చూడగా ఆమె కరెంట్ కూడా లేక జీవిస్తున్న దిన స్థితి చూసి చలించిపోయారు. ఆమె పరిస్థితి ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ గ్రూప్ లో వివరించగ దాతలు ముందుకు వచ్చి ఆమెకు సహాయం చేసారు. 2000/- విలువ చేసే సామాగ్రితో ఆమెకు కరెంట్ సౌకర్యం కలిగించి, 3500/- నిత్యావసర సరకులు అలాగే, 1500/- విలువ చేసే టేబుల్ ఫ్యాన్, 1200/- విలువ చేసే గ్యాస్ ఇచ్చి ఆమెకు అండగా నిలిచారు.సమ్మక్క ఏటూరు నాగారం బ్లడ్ డోనర్స్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో సయ్యద్ వహీద్, మహమ్మద్ మున్నా, జగన్నాధం నాగ సాగర్,గద్దల చరణ్, అరవింద్, రాజేష్, జానకి, రాజేష్, రెడ్డి రోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట




ముదిగొండ,జూన్ 10,మన సాక్షి:మండల పరిధిలోని పెద్దమండవ గ్రామంలో రెండవ విభాగవ అంగన్వాడి కేంద్రంలోని బడి గంట కార్యక్రమం నిర్వహించడం జరిగినది. నేడు నుంచి అంగన్వాడీ కేంద్రంలో గంట ఉపయోగించడం జరుగుతుంది అని స్పష్టంగా తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా మూడు సంవత్సరాల లోపు పిల్లలని మూడు సంవత్సరాల పిల్లలను, అంగన్వాడి కేంద్రంలో కొత్తగా చేర్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్యక్రమంలో (ఎగ్ బిర్యానీ) ఆహారాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్ర ఉపాధ్యాయులు ఎస్ రమణ శ్రీ, ఆయమ్మ ఎం నారాయణమ్మ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు , మొదలగురు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాలలో ప్రవేశానికి ఎంపిక పోటీలు

నారాయణపేట టౌన్, జూన్ 10, మన సాక్షి :తెలంగాణ క్రీడా పాధికారిక సంస్థ 2025-26వ సంవత్సరానికి రాష్ట్రంలోని హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ లోని క్రీడా పాఠశాలలో నాలుగో తరగతిలో ప్రవేశానికి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడాభివృద్ధిశాఖ అధికారి శెట్టి వెంకటేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు అంచెల్లో మండల స్థాయి (ఈనెల 16 నుండి19), జిల్లా స్థాయి (23-26), రాష్ట్రస్థాయి (జూలై 1-5)లో పోటీలు జరుగుతాయని తెలిపారు. జిల్లాస్థాయి పోటీలు నారాయణపేట జిల్లా క్రీడామైదానంలో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 120 (మూడు పాఠశాలలు) సీట్లకు గాను ఆసక్తి ఉన్న చిన్నారులకి హెచ్ టి టి పి://టి జి ఎస్ ఎస్. తెలంగాణ. జిఓవి. ఇన్ వెబ్ సైట్ లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

# ప్రైవేటు వద్దు ప్రభుత్వ బడి ముద్దు



శంకర్‌పల్లి,జూన్ 10,మన సాక్షి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం షాబాద్ మండల మన్ మర్రి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రైవేటు బడి వద్దు, ప్రభుత్వ బడి ముద్దు అని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ప్రతి ఏటా ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, రెండు జతల ఏకరూప దుస్తులు, ఉదయం రాగి జావా, మధ్యాహ్నం పౌషిక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్వచ్ఛంద సంస్థల సహకారంతో చిక్కిల్లు, బిస్కెట్లు తదితర శక్తినిచ్చే తినుబండారాలను అందించడం జరుగుతుందని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన కొనసాగుతుందని, ఈ సంవత్సరం నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహకారంతో డిజిటల్ విద్యా బోధన తరగతులను నడపడం జరుగుతుందని, ఎలాంటి రుసుములు చెల్లించకుండా పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని, మంచి స్వేచ్ఛయుత వాతావరణంలో నైతిక విలువలతో కూడిన నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించడానికి మంచి అనుభవంగల, నిష్ణితులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తూన్నారని తెలిపి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా మోటివేషన్ చేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల మాజీ చైర్మన్ వెంకటేష్, రమేష్, జంగయ్య, శామలమ్మ పాల్గొన్నారు.

# పంతంగి లక్ష్మీనారాయణకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మిర్యాలగూడ,జూన్ 10,
మన సాక్షి:మిర్యాలగూడ నియోజకవర్గంలో బాదలాపురం గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పంతంగి లక్ష్మీనారాయణకు ఇటీవల కాలికి దెబ్బ తగిలింది. వైద్య సేవలు పొందిన అనంతరం వారి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు వారి నివాసం వద్దకు చేరుకున్నారు. లక్ష్మీ నారాయణను పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి వెంట వెంట చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మట్టపల్లి సైదయ్య యాదవ్, పంతంగి సత్యనారాయణ, వెంకులు, పంతంగి వెంకటేశ్వర్లు, చెన్నయ్య,మాలి రామకృష్ణ, లింగంపల్లి రాము, తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల నమోదు పై దృష్టి పెట్టాలి

## - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ, జూన్ 10, మన సాక్షి:పాఠశాల విద్యను పటిష్ట పరచడంలో భాగంగా విద్యార్థుల నమోదుపై దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మధ్యలో బడి మానేసే వారి శాతాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో మండలాల ప్రత్యేక అధికారులు సైతం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు.ప్రతి పాఠశాల వారిగా గత సంవత్సరం విద్యార్థుల నమోదు,ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు పై నివేదిక సమర్పించాలని ,అలాగే ప్రతి కేజీబీవీ,వారీగా విద్యార్థుల నమోదు వివరాలను సమర్పించాలన్నారు. మంగళ వారం ఆమె ఉదయాదిత్య భవన్లో విద్యాశాఖ అధికారులతో పాటు , మండలాల ప్రత్యేక అధికారులతో విద్యాశాఖ కార్యక్రమాలపై సమీక్షించారు. పాఠశాలల పునఃప్రారంభం విద్యార్థుల నమోదు, టీచర్లు, తల్లిదండ్రుల సమావేశాలు, మధ్యాహ్న భోజనం, విద్యార్థుల యూనిఫామ్,భవిత కేంద్రాల సంసిద్ధత,మధ్యలో బడి మానేసేవారు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. భవిత కేంద్రాలలో అన్ని సౌకర్యాలను మరోసారి పరిశీలించాలని, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు 12న పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా 12 ,13న టీచర్లు, తల్లిదండ్రుల మెగా సమావేశాలు నిర్వహించాలని, ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. అలాగే విద్యార్థులు మధ్యలో బడి మానేయకుండా చర్యలు చేపట్టాలని, పాఠశాల సెలవుల తర్వాత చాలా మంది బడి మానేసేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని, అలా జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అందరూ తిరిగి బడిలో చేరే విధంగా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు .ప్రతి పాఠశాలలో రెండు రోజుల పాటు పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ను నిర్వహించాలని చెప్పారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,డీఈఓ బిక్షపతి, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి,ఎం ఈ వోలు, మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# నేత్రదానానికి ప్రజలందరూ ముందుకు రావాలి



నల్లగొండ, జూన్ 10,మన సాక్షి:నేత్రదానానికి ఎలాంటి అనుమానాలు లేకుండా ప్రజలందరూ ముందుకు రావాలని లైన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్, ఐ డొనేషన్ సెంటర్ ఎండి డాక్టర్ హరినాథ్ కోరారు. నేత్రదాన దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక లయన్స్ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేశంలో 13 లక్షల మంది అందులు ఉన్నారని, వీరికి ఎటువంటి మందులు ఎటువంటి ఆపరేషన్లు పనిచేయవని అందువలన నేత్రదానం చేస్తే ఇటువంటి వారందరికీ కంటి చూపు తీసుకురావచ్చు అన్నారు. నేత్రదానవలనే చూపు వస్తుందన్నారు. బతికున్న వారు నేత్రదానం చేసే అవకాశం లేనందున మరణించిన ప్రతి వ్యక్తి తమ నేత్రాలను దానం చేసి అందులకు భావితరాలను ప్రకృతిని చూసే అవకాశం కల్పించాలన్నారు. రకరకాల దృష్టిలోపాలు ఉంటాయని ఇందులో కార్నియా లోపంతో 13 లక్షల మంది ఉన్నారని తెలిపారు . అలాగే ప్రతి సంవత్సరం 30 వేల మంది అందులు పెరుగుతున్నారని అన్నారు. మరణించిన వ్యక్తి నుండి 6 నుండి 8 గంటల లోపు కార్నియా సేకరించవచ్చని అదే ఫ్రిజ్లో ఉంచితే 12 నుండి 15 గంటల లోపు నేత్రాలను స్వీకరించవచ్చన్నారు. నేత్రాలను సేకరించ దానికి ఎటువంటి ఇబ్బంది లేదని ఏ ఆసుపత్రికి పోవాల్సిన పనిలేదని మృతుని వద్దకే ఐ డొనేషన్ టీం వచ్చి పది నిమిషా లలో కార్నియా తీసుకుంటుందన్నారు. నేత్రదానంపై ప్రజలందరికీ అవగాహన కలగాలని అన్నారు. అలాగే ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడుడాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు మాట్లాడుతూ వరల్డ్ ఐ డొనేషన్ క్యాంప్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు నూట ముప్పై మూడు కార్నియాలు సేకరించామని తెలిపారు మరణించిన వ్యక్తి కళ్ళు మట్టిలో కలిసిపోకుండా మరొకరికి చూపు ప్రసాదిం చేందుకు నేత్రదానం చేయాలన్నారు .నేత్రదానం అవయవ దానంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నేత్రదానం ఒక మహా యజ్ఞం లాగా సాగుతుందని అన్నారు. నేత్ర దానంపైఎటువంటి సందేహాలు ఉండవద్దని అన్నారు .నేత్రదానం చేసి చిరంజీవిలు కావాలన్నారు .ఈ సమావేశంలో ప్రముఖ నేత్ర వైద్య నిపుణురాలు నిశిత ఈఎన్టి డాక్టర్ రోహిత్ బచ్చు దయాకర్ పాల్గొన్నారు

# ఫోటో గ్రాఫర్స్ నూతన కమిటీ ఎన్నిక



నర్సింహులపేట,జూన్ 10, మన సాక్షి: నర్సింహులపేట మండల ఫోటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గమును మానుకోట జిల్లా ఫోటో,వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట సుభాష్ ఆధ్వర్యంలో నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా కొమ్ము మధు, ప్రధాన కార్యదర్శిగా పంజా సుమన్, కోశాధికారిగా చిర్ర శ్యామ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన జిల్లాఅధ్యక్షులు తోట సుభాష్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన కార్యవర్గం పరస్పరముగా సహకరించుకొని ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఉన్నతికై పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కోశాధికారి కడుదుల రవీందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిండెంట్ షేక్ పక్రుద్దీన్,జిల్లా కుటుంబ భరోసా ఇంచార్జి సింగంశెట్టి బాబురావు, జిల్లా సహాయ కార్యదర్శులు మోడెమ్ సోమేశ్,కడారి వెంకట రమణ, జిల్లాఉపాధ్యక్షులు ఏరుకొండ సాయి,దంతాలపల్లి మండల కోశాధికారి యండి ఇమామ్,సీనియర్ ఫోటోగ్రాఫర్స్ రాంబాబు,సంతోష్ మండల ఫోటోగ్రాఫర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

మంగపేట జూన్ 10,మన సాక్షి: మండలంలోని ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు చెట్టుపల్లి చందు అన్నారు. విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 12వ, తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం అవుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని పాఠశాలలోనే సకాలంలో పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్ అందించాలని వారన్నారు. అదేవిధంగా పాఠశాలలో బాత్రూములు, ఫ్యాన్లు, ఫర్నిచర్ సదుపాయాలు కల్పించాలన్నారు. అదేవిధంగా పాఠశాలలో పరిశుభ్రంగా ఉంచాలని పరిశుభ్రంగా ఉంచకపోతే విద్యార్థులకు దోమలు విపరీతంగా పెరిగే అవకాశాలు ఉంటాయని విద్యార్థులకు విష జ్వరాలు కూడా వచ్చే అవకాశాలు ఉంటాయని పాఠశాల ఆవరణలో పరిశుభ్రంగా ఉంచి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని వారు అన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులంతా ఏకమై భవిష్యత్తులో పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి నియామకం

## - పార్టీ హైకమాండ్ కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు



నారాయణపేట టౌన్, జూన్ 10 మన సాక్షి :-

నాపై నమ్మకం ఉంచి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు పార్టీ అధిష్టానానికి ముఖ్యంగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే , పార్టీ అధినేత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చిన్న వయసులో రాష్ట్రస్థాయి పార్టీ పదవి కేటాయించడం పట్ల తనపై మరింత బాధ్యత పెంచిందన్నారు. పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పదవి ఇచ్చినందుకు తనకు సన్మానం చేసిన పార్టీ నాయకులకు అభిమానులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# పంతంగి రామస్వామి చిరస్మరణీయుడు..!

మిర్యాలగూడ,జూన్ 10, మన సాక్షి:పంతంగి రామస్వామి చిరస్మరణీయుడని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పేర్కొన్నారు. మండలంలోని బాదలాపురం గ్రామానికి చెందిన పంతంగి రామస్వామి (85) వృద్ధాప్యం కారణంతో మృతి చెందారు. ఆయన భౌతికకాయానికి భాస్కర్ రావు శ్రద్ధాంజలి ఘటించి పూలమాలతో నివాళి అర్పించారు. అనంతరం పంతంగి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. భాస్కర్ రావు వెంట చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మట్టపల్లి సైదయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ పంతంగి సత్యనారాయణ,వెంకులు, రాము, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# దేశ అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యం



చింతపల్లి,జూన్ 10,మన సాక్షి:

దేశాభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమవుతుందని చింతపల్లి మండల బిజెపి అధ్యక్షులు సముద్రాల నగేష్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్న మోని రాములు అన్నారు. మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని కురంపల్లి గ్రామంలో మండల శాఖ ఆధ్వర్యంలో బూత్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కురంపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశానికి వారు హాజరై గ్రామ శాఖ బూత్ కమిటీని ఎన్నుకున్నారు. 17వబూత్ అధ్యక్షునిగా కట్ట నరసింహ, 18వ బూత్ అధ్యక్షుడిగా నాగిళ్ల వంశీని మండల నాయకుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రేపు జరగబోవు స్థానిక సంస్థ ల ఎన్నికల కోసం గ్రామ శాఖలు బూత్ కమిటీలు బలోపేతంగా నిలబడి స్థానిక సంస్థల ఎదుర్కోవాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీకి కార్యకర్తలే పట్టు గొమ్మలని చింతపల్లి మండలం నుండి అన్ని గ్రామాలలో రేపు జరగబోవు ఎన్నికల కోసం సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలను దక్కించుకునేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో రాబోయేది భారతీయ జనతా పార్టీ అని వారు వ్యాఖ్యానించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిరుపేద ప్రజల కోసం అందిస్తున్న వివిధ అభివృద్ధి పథకాలను గడపగడపకు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. కార్యకర్తలంతా రానున్న ఎన్నికల కోసం సిద్ధంగా ఉండి పార్టీ పటిష్టతకు బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు శి వర్ల రమేష్ యాదవ్, జిల్లా నాయకులు కుకడపు రామకృష్ణ, మాజీ ఎంపిటిసి ఏ,అనిత మాజీ ఉపసర్పంచ్ బోరిగం జంగయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో సర్వీస్ పర్సన్ లకు శిక్షణ



నడిగూడెం,జూన్ 10,మన సాక్షి:సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నడిగూడెం నందు మండలంలోని అన్ని పాఠశాలల్లో పనిచేస్తున్న సర్వీస్ పర్సన్ లకు శిక్షణ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ఉపేందర్ రావు మాట్లాడుతూ పాఠశాల ఆవరణములను మరియు గదులను ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచాలి ఉపాధ్యాయులు చెప్పినట్లుగా చేయాలి పాఠశాల ఆవరణలో స్థలం ఉంటే మొక్కలు పెంచే బాధ్యతను తీసుకోవాలి అని సర్వీస్ పర్సన్ లకు తెలియజేశారు మరియు రిసోర్స్ పర్సన్ గా చంద్రా రెడ్డి గారు వ్యవహరించి శిక్షనిస్తూ పాఠశాలలో ఏ విధంగా ఉండాలి పరిసరాలను ఏ విధంగా శుభ్రపరచాలి వంటి అంశాలను ప్రాక్టికల్ గా కూడా చేపించడం జరిగింది మరియు గదులను ఏ విధంగా శుభ్రపరచాలి అనే మెలకువలు లను వారికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు జి పద్మావతి మరియు సి ఆర్ పి లు నందిగామ రామారావు గురుస్వామి గోవర్ధన్ సర్వీస్ పర్సన్లు ఐత రాజు ఉపేందర్ శ్రీను నాగమ్మ మొలుగూరి ఉపేందర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



రామసముద్రం,జూన్ 10,మన సాక్షి:అన్నమయ్య జిల్లా మంగళవారం రాజంపేట టిడిపి కార్యాలయం నందు మంగళవారం జూన్ 10వ తేదీన హిందూపురం ఎమ్మెల్యే మరియు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను తెలుగు తమ్ముళ్లతో కలిసి టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసిన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన నట సింహం బాలకృష్ణ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థితికి ఎదిగి భారతదేశ గర్వించదగ్గర నటుడిగా, నాయకునిగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు బాలయ్య అభిమానులు, కార్యకర్తలు ప్రజలు పాల్గోన్నారు .

# గజలేశ్వరిదేవి జాతర ఉత్సవాలు

## - హాజరైన ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



నారాయణపేట టౌన్, జూన్ 10 మనసాక్షి :- నారాయణపేట జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ గజలేశ్వరిదేవి దేవాలయంలో మంగళ వారం జరిగిన జాతర మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. తదనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం దేవాలయ నిర్వాహకులు ఎమ్మెల్యే చిట్టెం పరిణిక రెడ్డినీ శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్, శివన్న సైన్యం నాయకులు కురువ మనోజ, లక్ష్మణ్, మసి పవన్ దేవాలయ నిర్వాహకులు గొడుగు వెంకటేష్, లక్ష్మణ్, గడ్డం వినోద్, కుంటిమారి అశోక్, ఆలయ కమిటీ నిర్వాహకులు గొడుగు లక్ష్మణ్, వెంకటేష్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికై రెవెన్యూ గ్రామ సభ



మందమర్రి రూరల్,జూన్ 10, మన సాక్షి: భూ సమస్యల పరిష్కారానికై భూభా రతి చట్టం అమలు మందమర్రి మండలంలోని సారంగపల్లి లేమూర్ గ్రామాలలో మంగళవారంరోజు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది మండలంలోని తాహాసిల్దార్ డిప్యూటీ తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది రెండు టీములుగా ఏర్పడి రోజు రెండు గ్రామపంచాయతీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని మండల తాసిల్దార్ సతీష్ కుమార్ డిప్యూటీ తాసిల్దార్ సంతోష్.లు తెలియజేశారు. గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సారంగపల్లి గ్రామం నుడి12 దరఖాస్తులు లేమూర్ గ్రామం నుండి2 రైతులు వారి వారి సమస్యలపై దరఖాస్తులు అందచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ గణపతి ఎం. పి. ఎస్. డి. రిషిత్ జూనియర్ ఆఫీసర్ కిరణ్.మండల . గ్రామ పంచాయితీ కార్యదర్శి. రికార్డు అసిస్టెంట్ బంటు శ్రీనివాస్. శ్రీకాంత్. రాజ్ కుమార్. సతీష్. రాయలింగు.గ్రామ. మాజి సర్పంచులు. కమలమనోహర్ రావ్.ఆసంపల్లి రాజయ్య కాంగ్రెస్ నాయకులు రాములు.కుమారు. శంకర్ రాయమల్లు గ్రామస్తులు పాల్గోన్నారు.

# లిటిల్ ఛాంపియన్స్ స్కూల్ ప్రారంభం



గుర్రంపోడు,జూన్ 10,మన సాక్షి:
నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో నూతనంగా స్థాపించిన లిటిల్ ఛాంపియన్స్ స్కూల్ ని స్థానిక ఎస్సై పసుపులేటి మధు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాలతో గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ విద్యను అందుబాటులోకి తీసుకు వస్తున్న లిటిల్ ఛాంపియన్స్ వ్యవస్థాపకులు పిల్లి శ్రీనివాస్ ను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో నైతిక విలువలతో ఉత్తమ విద్యను అందించడానికి సిద్ధంగా ఉన్నామని, తల్లితండ్రులు తమ పిల్లలను నమ్మకంతో మా పాఠశాలకు పంపాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యులు స్వామి, ఉపేందర్, నవీన్, హరీష్, నరేష్, చంద్రకళ,రమాదేవి, జోష్న, మంజుల, సుభి, సాక్షి పరిమళ, జీని,గ్రామ పెద్దలు జాల యాదయ్య, తగుళ్ల యాదయ్య, కురాకుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులకు,మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు శిక్షణ



నడిగూడెం,జూన్ 10,మన సాక్షి: సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నడిగూడెంలో మండలంలోని అన్ని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు మధ్యాహ్న భోజనం వంట చేసే ఏజెన్సీ వారికి శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్ గా జడ్.పి.హెచ్.ఎస్ నడిగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రావు గారు వహించారు ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ఉపేందర్ రావు మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యంగా మరియు పరిశుభ్ర వాతావరణం లో వడ్డించాలి ఈ సంవత్సరం పర్యవేక్షణ పకడ్బందీగా ఉంటుంది కాబట్టి మెనూ ప్రకారం వండించాలి గత సంవత్సరం అన్ని పాఠశాలకు కొత్తగా వంట పాత్రలు కూడా వచ్చాయి వాటిని కూడా ఉపయోగించుకొని రుచికరంగా ఉండాలని ఏజెన్సీ వారికి తెలియజేశారు జడ్.పి.హెచ్.ఎస్ తెల్లబల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి పద్మావతి గారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి పాఠశాలలో బియ్యంలో పురుగు లేకుండా చూసి పరిశుభ్ర వాతావరణంలో వండాలి మరియు సాంబార్లో కచ్చితంగా పప్పు ఉండాలి అని తెలియజేశారు ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా ఉమామహేశ్వరరావు గారు వ్యవహరించి మధ్యాహ్న భోజనం నియమ నిబంధనలు తెలియజేశారు.వారంలో మూడుసార్లు గుడ్డు వడ్డించాలి సోమవారం నుంచి శనివారం వరకు మెనూ ప్రకారం ఉండాలని సూచించారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గురు శ్రీనివాసరావు పుల్లయ్య నర్సిరెడ్డి ముదిగొండ శీను జి శారద అరుణ గోపయ్య కవిత సిఆర్పిలు నందిగామ రామారావు గురుస్వామి గోవర్ధన్ ఏజెన్సీ వారు ఉమా బుల్లెమ్మ నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు నీటిని పొదుపుగా వాడుకోవాలి

## - ఎమ్మెల్యే సామేల్



శాలిగౌరారం,జూన్ 10,మన సాక్షి:శాలిగౌరారం ప్రాజెక్టు నీటిని ఆయకట్టు రైతాంగం పొదుపు గా వాడుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా శాలిగౌరారంలో శాలిగౌరారం ప్రాజెక్ట్ నీటిని కుడి, ఎడమ కాలువల ద్వారా లాంచనంగా ఎమ్మెల్యే సామేల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల కోసం విడుదల చేసిన నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 21అడుగులు కాగా ప్రస్తుతం ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో నిండినందున వానాకాలం సాగు కోసం విడుదల చేసినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఆయకట్టు కింద సుమారు 5వేల ఎకరాల్లో భూములు సాగులోకి వస్తాయాన్నారు. అంతకు ముందు మండలం లోని పెర్క కొండారం గ్రామంలో జరిగిన భూ భారతి కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, నీటిపారుదల డీ ఈ సత్యనారాయణ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, మండల అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, మార్కెట్ వైస్ ఛైర్మెన్ నరిగే నర్సింహా,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పడాల రమేష్, గైగుళ్ల అవిలయ్య,నాయకులు బెల్లి వీరభద్రం,భూపతి అంజయ్య, వడ్లకొండ పరమేష్ ,వేముల గోపినాథ్, బొల్లికొండ గణేష్, పోల్దాస్ నరేష్, బండమీది రమేష్, అల్లి సైదులు,పుల్లూరి దేవేందర్,కడారి అంజయ్య, మొగుళ్ళ శ్రీనివాస్, పెరుమాండ్ల నరేష్,లోడంగి మహేష్, నిమ్మల కృష్ణ మూర్తి, చాడ జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానానికి అంగీకార పత్రం అందజేత



నల్లగొండ,జూన్ 10,మన సాక్షి: ప్రపంచ నేత్ర దాన దినోత్సవం సందర్భంగా నల్గొండ పట్టణానికి చెందిన భార్యాభర్తలు వెంకట రెడ్డి రిటైర్డ్ ఉద్యోగి వారి సతీమణి సరిత ముందుకు వచ్చేసి ఐ డొనేషన్ బాడీ డొనేషన్ ప్రతిజ్ఞ పత్రాలను తీసుకొని వాళ్ల చిరునామాలు సంతకాలతో ముందుకు వచ్చి ఐ డొనేషన్ క్యాంప్ మేనేజర్ డాక్టర్ పుల్లారావుకు అందచేశారు.ఈ సందర్భంగా ఇద్దరు దంపతులు కు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరపున లైన్స్ క్లబ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ క్లబ్ తరఫున డాక్టర్ పుల్లారావు వారికి అభినందనలు తెలియజేస్తూ ఇలాగే మన మరణానంతరం దేహాన్ని కాల్చి వేయకుండా భూమిలో పెట్టి పనికిరాకుండా చేసే విధంగా కాకుండా మరి ఏదైతే అవయం పనిచేస్తుందో అవయవాలను దాతలుగా ముందుకు వచ్చి ఇవ్వాలని ప్రాణాలు నిలబెట్టాలని, వైద్య విద్యార్థిని విద్యార్థులకు చూపునివ్వటానికి నేత్రాలను ఇవ్వాలని తెలియజేస్తూ మరొకసారి ప్రపంచ ఐ డొనేషన్ డే సందర్భంగా కోరుతున్నట్టు తెలిపారు.

# రైతులు పండ్ల తోటల సాగుకు దరఖాస్తు చేసుకోవాలి



శంకర్‌పల్లి,జూన్ 10, మన సాక్షి:మండలంలోని అన్ని గ్రామాల రైతులు పండ్ల తోటల సాగుకు దరఖాస్తు చేసుకోవాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆయన కార్యాలయంలో మంగళవారం మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకంలో భాగంగా జామ, మామిడి, మునగ, డ్రాగన్ ఫ్రూట్స్ తదితర తోటలు పెంచుకోవడానికి సన్న చిన్న కారు ఎస్సీ,ఎస్టీ రైతులు గ్రామ పంచాయతీ, ఉపాధిహామీ కార్యాలయాలలో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అదే విధంగా రైతులు గట్లపై టేకు, మలబార్ వేప, యూకలిప్టస్ చెట్లను పెంచుకోవడం వల్ల, గుంతలు తీయడం వల్ల, రెండు సంవత్సరాల మెయింటెన్సు ఇవ్వడం జరుగుతుందన్నారు.

# ఒంటిమిట్టలో టిడిపి బలోపేతానికి కలిసికట్టుగా పని చేస్తాం..!



రామసముద్రం,జూన్ 10,మన సాక్షి: అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజును ఒంటిమిట్ట టిడిపి నాయకులు మంగళవారం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట టిడిపి నాయకులను చమర్తి ఆత్మీయంగా పలకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలంలో టిడిపి నాయకులంతా కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, సమస్యల పరిష్కరానికి కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండడానికి తమ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని, భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని కలసికట్టుగా పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని చమర్తి తెలియజేశారు. ఈ సందర్భంగా చమర్తి నాయకత్వంలో పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఒంటిమిట్ట తెలుగు తమ్ముళ్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు కరెంటు రమణ, బొబ్బిలి రాయుడు, వెంకటయ్య, వెంకటసుబ్బయ్య, పత్తి సుబ్బరాయుడు, వెంకటరమణ, రామాంజనేయులు, రామ సుబ్బయ్య, శ్రీనివాసులు, రామ సుబ్బారెడ్డి, చంద్రపాల్, నరసింహ, వీరాంజనేయులు, విష్ణు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగాతో వత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత

## - జిల్లా ఎస్పీ కె.నరసింహ



సూర్యాపేట,జూన్ 10,మన సాక్షి: పోలీస్ సిబ్బంది సంక్షేమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం లో యోగశిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. యోగ శిక్షణకు హాజరై సిబ్బందితో కలిసి యోగ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందని, మానసికంగా స్థిరంగా ఉంటారని బలంగా ఉంటారని అని అన్నారు. నిత్యం విధుల నిర్వహణతో ఉంటున్న సిబ్బంది యోగ చేయడం వల్ల వత్తిడి తగ్గి మంచి ఆరోగ్య వంతులు అవుతారని అన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించడానికి యోగా ఉపయోగపడుతుంది అన్నారు. మనసు నిశ్చలంగా ఉంటే పనిపై ద్యాస, సంకల్పం ఉంటుంది అన్నారు. శాంతి యుత సమాజ నిర్మాణంలో పోలీసులు నిత్యం కృషి చేస్తున్నారని అన్నారు. సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపినారు. విశ్రాంతి సమయంలో సిబ్బంది కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని అన్నారు.సిబ్బంది ఈ యోగా శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వారం రోజుల పాటు యోగా శిక్షణ ఇచ్చిన యోగా గురువు పాపి రెడ్డి ని, వారి సిబ్బందిని ఎస్పీ సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, ఆర్ ఎస్ ఐ మహేష్, సురేష్, అశోక్, సిబ్బంది ఉన్నారు.

# 5 ఐదేళ్ల లోపు బాలబాలికలను అంగన్వాడీలో చేర్చాలి

## – జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




నల్లగొండ,జూన్ 10,మన సాక్షి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పౌష్టికాహార పంపిణీ, పాఠశాల పూర్వ విద్య కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందేందుకు 5 సంవత్సరాల లోపు పిల్లలందరినీ దగ్గర్లోని అంగన్వాడి కేంద్రాలలో నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 10 నుండి 17 వరకు నిర్వహిస్తున్న “అమ్మ మాట అంగన్వాడి బాట” కార్యక్రమంలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని గొల్లగూడ 3 వ అంగన్వాడి కేంద్రం పరిధిలో చిన్న పిల్లలతో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.... గర్భిణీస్త్రీలు, బాలింతలు, 6 నెలల నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు దగ్గర్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు కావాలని, ప్రభుత్వం వీరికోసం ప్రతిష్టాత్మకమైన పథకాలను అమలు చేస్తున్నదని,ప్రత్యేకించి చిన్న పిల్లలు, బాలింతలకు పౌష్టికాహార పంపిణీ, చిన్నపిల్లలకు పాఠశాల పూర్వ విద్యలో భాగంగా నేర్చుకోవాల్సిన అంశాలు తరగతి గదిలో నేరుగా విద్యనందించే విధానం కాకుండా, తొలిమెట్టు ఎలా ఉండాలన్న దానిపై ఏం బోధించాలనే దానిపై అంగన్వాడీ కేంద్రాల ద్వారా నేర్పించడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి కార్యక్రమాలను రూపొందిచాయని, వీటిని అంగన్వాడి స్థాయిలో అమలు చేయడం జరుగుతుందన్నారు.అందువల్ల తప్పనిసరిగా 5 సంవత్సరాలలోపు పిల్లలను స్థానికంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేయాలని ఆమె పునరుద్ఘాటించారుజిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, సిడిపివో హరిత,స్థానిక ప్రజా ప్రతినిధులు సుభాష్, తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సామెల్ పైన విమర్శలు చేస్తే సహించం..!



శాలిగౌరారం, జూన్ 10,మన సాక్షి: తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్ పైన అసత్య ఆరోపణలు చేసిన వారిని కఠినంగా శిక్షించా లని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నె బోయిన సుధాకర్ కోరారు. శాలిగౌరా రం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ నేడు తుంగతుర్తి నియోజకవర్గ దళితుల బడుగు బలహీ న వర్గాల ప్రజల అభిమానాలతో అసెంబ్లీ ఎన్నికలో తన జేబులో 50,000/-వేల రూపాయలు లేకున్నా నియోజకవర్గంలోనే 50,000/- ఓట్ల మెజార్టీతో అఖండ విజయం సాధించిన దళిత వర్గానికి చెందిన మందుల సామేల్ పై కొంత మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు పనిగట్టుకొని అసత్య ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.గెలిచిన దగ్గర నుండి వారు నియోజకవర్గంలో అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమలతో అన్ని గ్రామాలను అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గూని వెంకటయ్య,మండల ప్రధాన కార్యదర్శి తిరుపారి మల్లయ్య, మాజీ వైస్ యంపీపి భూపతి అంజయ్య గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల నరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లికొండ గణేష్,రామగిరి, లింగోటం, మనిమద్దె,ఆకారం గ్రామ శాఖ అధ్యక్షులు మొగుల్ల శ్రీను,లోడె సత్తయ్య,గోల్ల రామచంద్రు,ఐతగోని సైదులు, మండల నాయకులు కడారి అంజయ్య,పుల్లూరి దేవేందర్,దొంతూరి రామచంద్రు, వరికుప్పల శ్రీను,కంది మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం



కంగ్టి, జూన్ 10, మన సాక్షి :- పేదవారి సొంతింటి కలను నెరవేర్చుడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మాజీ ఎంపీపీ పండరి నాయక్ అన్నారు. కంగ్టి మండల ఘనపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. పేదవాడి కళ్లల్లో చిరునవ్వు చూడాలని ఎన్ని ఇబ్బందులు ఎదురైన ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జయలక్ష్మి, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, మాజీ ఉప సర్పంచ్ రామ్ సింగ్, కాంగ్రెస్ నాయకులు రాములు, పెంటన్న, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వేరుశెనగకాయల విత్తనాలు పంపిణీ



రామసముద్రం,జూన్ 10,మన సాక్షి: అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని బిసి కాలనీ వద్ద ఉన్న రైతు సేవ కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్యే షాజహాన్ భాష చేతుల మీదగా వేరుశెనగకాయల విత్తనాలను రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ భాష మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు సబ్సిడీ కింద అందజేసినటువంటి వేరుశెనగ కాయల విత్తనాలను రైతులందరూ సద్వినియోగం చేసుకొని తప్పకుండా వేరుశనగ పంటలను పండించి,అధిక దిగుబడులను పొందాలని అన్నారు. రైతులు బాగుంటే దేశం బాగుంటుందని అన్నారు.మరి వేరే ఇతర అవసరాలకు వాటిని ఉపయోగించకుండా వేరుశనగ పంటలు పండించాలని అన్నారు. ఆయా సచివాలయ పరిధిలోని వ్యవసాయ అధికారులు రైతులు వేసినటువంటి వేరుశనగ కాయల పంటలను సర్వే చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు క్రిష్ణంరాజు, రాజేష్ స్వామి, మాజీ జెడ్పిటిసి శివశంకర్, రూపేష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పెద్దిరెడ్డి,కాంట్రక్టర్ రెడ్డెప్ప రెడ్డి,రామిరెడ్డి, శివారెడ్డి, హెూటల్ నారాయణస్వామి,తిప్పన్న, ఇంజం వెంకటరమణ, రామ్మూర్తి, వెంకటేష్, సుబ్రహ్మణ్యం నాయుడు,క్రిష్ణప్ప, వాల్మీకి కిట్ట,రెడ్డప్ప, ఏవో మోహన్ కుమార్, ఏపీవో మాధవి, ఏపిఎం సాంబశివ, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి మునిస్వామి నాయక్, వ్యవసాయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులో సమస్యల వినతులు..!



చింతపల్లి. జూన్ 10,మన సాక్షి: రైతుల సమస్యలు పరిశీలించడం కోసమే గ్రామాలలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తాసిల్దార్ రామకాంత్ శర్మ, డిప్యూటీ తహసిల్దార్ ఎం.డి అస ద్ లు పేర్కొన్నారు. మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని తీదేడు, పోలేపల్లి రాంనగర్ గ్రామాల్లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి సదస్సులను రైతులు సద్వినియోగం పరుచుకోవాలని సూచించారు. భూమి సమస్యలు పరిష్కరించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి ని ఏర్పాటుచేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల లో ని పలు వురు రైతుల నుంచి అధికారులు సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. అందులో తీదేడు గ్రామం నుండి 22 మంది భూ సమస్యల దరఖాస్తుల రాగా, పోలేపల్లి రాంనగర్ నుండి 105 మంది రైతుల సమస్యల పై దరఖాస్తులు అందాయని తహసిల్దార్ పేర్కొన్నారు. మొత్తం 127 మంది దరఖాస్తులు రావడం జరిగింది అన్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి జిల్లా అధికారు ల ఆదేశానుసారం పరిష్కరిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, ఆర్ ఐ సునీత, రెవెన్యూ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ప్రదీప్, వంశీ, గ్రామ పెద్దలు వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ మధు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన ప్రకారం ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవాలి



కంగ్టి, జూన్ 10, మన సాక్షి :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల ప్రభుత్వం నిర్ధేశించిన ఇళ్ల నమూనా మేరకు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవాలని జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ చలపతిరావు లబ్ధిదారులకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మొదటి విడతగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం మండలంలోని గాంధీనగర్ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పిడి చలపతిరావు, ఎంపిడిఓ సత్తయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పిడి లబ్దిదారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ హౌసింగ్ తివారి,అసిస్టెంట్ ఇంజనీర్ సత్య నారాయణ, ఇంజనీర్లు అంకుష్, వంశీకృష్ణ, ఎస్ఐ దుర్గారెడ్డి, గ్రామ పెద్దలు, అధికారులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య




చింతపల్లి,జూన్ 10,మన సాక్షి:ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందించబడుతుందని సీనియర్ ఉపాధ్యాయులు ఎం. డి.అన్వర్, హెూలే సుధీర్ బాబలు అన్నారు. మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని బడిబాట కార్యక్రమంలో భాగంగా పోలేపల్లి రాంనగర్, బోట్ మీదితండలో విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోకి పంపించాలని అవగాహన కల్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు ప్రైవేట్ పాఠశాలలు తేడా ఏమిటో క్షుణంగా విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ సౌకర్యాలను తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరం మండలంలో ప్రైవేట్ పాఠశాల కంటే జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాల మాల్ ( వీటి నగర్) గొడకొండ్ల ఉన్నత పాఠశాలలోనే విద్యార్థులు జిల్లా స్థాయి ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. తమ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు తాము అన్ని విధాలుగా శ్రమపడి విద్యాబోధన అందిస్తామని వివరించారు. ప్రతి గ్రామంలో బాల కార్మికులు లేని గ్రామంగా విద్యా వ్యవస్థను ముందుకు తీసుకు వెళ్ళడమే మా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమార్, శివ లీల, శ్రీ వాణి, సౌజన్య, పోలేపల్లి రాంనగర్ ఉపాధ్యాయులు పిచ్చయ్య, సత్యనారాయణ,సుగుణ, విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


# జమ్గి (బీ)లో టీచర్ల బడిబాట కార్యక్రమం




కంగ్టి, జూన్ 10, మన సాక్షి : సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని జమ్గి ( బీ ) గ్రామంలో మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. తడ్కల్ జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్, నోట్ బుక్ లుక్స్, మధ్యాహ్న భోజనం, ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోఎస్ఐ దుర్గారెడ్డి, ఉపాధ్యాయులు సుదర్శన్, అభిలాష్, శ్రీరామ్,అర్షద్ హుస్సేన్, గ్రామ ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులు,గొర్రెలకు ఎలాంటి మందు కొరత లేకుండా చూడాలి

## – జిల్లా అధికారి శ్రీనివాస్ శెట్టి



కంగ్టి, జూన్ 10, మన సాక్షి : సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలోని ఉన్న పశువైద్యశాలలో పశువుల కాపరులతో కలిసి వివిధ సమస్యల పైన జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాస్ శెట్టి విచారణ చేపట్టారు.కంగ్టిలో వెటర్నరీ రెగ్యులర్ డాక్టర్ తో పాటు కాంపౌండర్ అటెండర్ లను నియమించాలి. పశువులు , గొర్రెలకు ఎలాంటి మందు కొరత లేకుండా చూడాలి.కంగ్టి గ్రామస్తులు పశువుల కాపరుల ఆధ్వర్యంలో జిల్లా విచారణ అధికారి జాయింట్ డైరెక్టర్ జెడి వినతి పత్రం సమర్పించారు.వివరాల్లోకి వెళితే గత నెల 26వ తేదీన బర్రె నీళ్లు తాగడం లేదని మేత మెయ్యడం లేదని కంగ్టిలోనీ వెటర్నరీ వైద్యశాలకు తీసుకెళ్తే అక్కడ డాక్టర్ లేకపోవడం అటెండర్ ఎవరు కూడా లేకపోవడం చూసి జిల్లా అధికారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అలాగే పశువుల ప్రాణాలు పణంగా సమయానికి రాని పశువైద్యాధికారి పై రైతుల తాళం వేసి ఉన్న వైద్యశాల చికిత్స లేక పడి పోతున్న పశువులు వర్షాకాలం ప్రారంభ దశలోనే పశువులు వైరల్ జ్వరాలు, గర్భస్రావాలు, కాళ్ల నొప్పులు వంటి సమస్యలతో బాధపడుతున్నాయి. మండల పశువైద్యశాల సేవలు అందుబాటులో లేకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువైద్యాధికారి ఎప్పుడో వస్తారు, ఎప్పుడో వెళ్లిపోతారు వారికి సమయపాలన అంటే తెలియదని జిల్లా అధికారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. మా పశువులు చనిపోతున్నాయి, కానీ డాక్టర్ కనిపించడంలేదు. ఇవే పరిస్థితులు అయితే మన పశువులను ఎవరూ కాపాడలేరు అంటూ పలువురు బాధితులు వాపోయారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన గ్రామస్తులు వైద్యసిబ్బంది అజాగ్రత్త, బాధ్యతాహీన వైఖరిని గమనించాలని కోరడం జరిగందన్నారు.ఇలాంటి సమయాల్లో పశువైద్య సేవలు కీలకం. కనీసం అత్యవసర పరిస్థితుల్లో వైద్యులు అందుబాటులో ఉండాలి. లేకపోతే ఇది ఘోర నిర్లక్ష్యంగా పరిగణించాలి అని సార్ దృష్టికి తీసుకుపోవడం జరిగింది. సత్వర చర్యలు చేపట్టాలి,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పశుసంవర్ధన శాఖ తక్షణమే విచారణ జరిపి, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారిపై చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని విన్నవించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో హలిగే దాసు కాలే రాజు, కుడితే శ్రీనివాస్ రెడ్డి, గణపతి, సంజీవ్, మల్లేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana, and Published at H.no 28-891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana. "Editor: MALLE NAGI REDDY, RNI NO. TELTEL/2022/83470 Cell: 9666924232. gmail id: manasakshi.in@gmail.com